Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 310
పేజీలు : 3
ఆదివారం 14.06.2026


GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

### మంత్రి తుమ్మల ఇంటికి సిట్

**టి మీడియా, జూన్ 13,హైరాబాద్:**



దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ అధికారులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిట్ అధికారులు రికార్డు చేశారు. 2023 ఎన్నికల సమయంలో తుమ్మల నాగేశ్వరరావు ఫోన్ ట్యాప్ అయినట్లు పోలీసులు తెలిపారు. సిట్ అధికారులు మంత్రి తుమ్మల వినియోగించిన నంబర్ చూసి వివరాలు, స్టేట్ మెంట్ తీసుకున్నారు. ట్యాపింగ్ కు గురైన వాటిలో తుమ్మల నంబర్ కూడా ఉండటంతో ఆయన ఇంటికి వెళ్లి అధికారులు స్టేట్ మెంట్ రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే పలువురు నేతల స్టేట్ మెంట్ ను పోలీసులు రికార్డు చేశారు.


# కోల్ గ్యాసిఫికేషన్



- రోజుకు 2వేల టన్నుల ఉత్పత్తి
- సిద్ధమవుతున్న బీహెచ్ఈఎల్, కోల్ ఇండియా

**టి మీడియా, జూన్ 13, హైదరాబాద్ బ్యూరో:**

చైనా, దక్షిణాఫ్రికా, అమెరికా వంటి దేశాలు కోల్ గ్యాసిఫికేషన్ ప్రక్రియను విజయవంతంగా అమలు చేస్తున్నాయి. ప్రపంచ స్థాయి కోల్ గ్యాసిఫికేషన్ పరిశ్రమను అభివృద్ధి చేసుకునేందుకు అవసరమైన బొగ్గు నిల్వలు మన దేశంలోనూ అపారంగా ఉన్నాయి. మన బొగ్గు వనరులను సక్రమంగా వినియోగించుకుని వికసిత్ భారత్ నిర్మాణానికి కొత్త పునాదులుగా మార్చే లక్ష్యంతో గ్యాసిఫికేషన్ ప్రక్రియపై భారత ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.



### బొగ్గును నేరుగా మండించకుండా

కోల్ గ్యాసిఫికేషన్ అనేది బొగ్గును నేరుగా మండించకుండా దానిని కంట్రోల్డ్ టెంపరేచర్, కంట్రోల్డ్ ప్రెజర్?తో రసాయన ప్రక్రియ ద్వారా 'సిన్?గ్యాస్' ఉత్పత్తి చేస్తారు. హైడ్రోజన్, కార్బన్ మోనాక్సైడ్ వంటి వాయువులు ఇందులో ఉంటాయి. సిన్?గ్యాస్?ను అత్యంత పర్యావరణ అనుకూలమైన, పరిశ్రమలకు ఉపయోగపడే ఆధునిక ఇంధన సాంకేతికతగా నిపుణులు పేర్కొంటున్నారుపొడి చేసిన బొగ్గును, పరిమిత ఆక్సిజన్, నీటి ఆవిరి సమక్షంలో అధిక ఉష్ణోగ్రతలు(400 డిగ్రీల సెల్సియస్), పీడనం వద్ద వేడి చేస్తారు. ఈ థర్మో కెమికల్ ప్రక్రియ ద్వారా బొగ్గులోని రసాయన బంధాలు విచ్ఛిన్నమై 'సిన్?గ్యాస్' అనే శుభ్రమైన ఇంధనం తయారవుతుంది. ఒక టన్ను బొగ్గును కాల్చి విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి బదులు, దానిని అనేక బై ప్రొడక్ట్స్?గా మార్చి, వ్యాల్యూ అడిషన్ చేయడమే కోల్ గ్యాసిఫికేషన్ మూల సూత్రం. దీనిని శుద్ధి చేసి విద్యుత్ ప్లాంట్లలో ఇంధనంగా వాడవచ్చు. సహజ వాయువు(సీఎన్?జీ)కి ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు.

### 50 వేల మందికి ఉపాధి

కోల్ గ్యాసిఫికేషన్ ప్రయాణానికి హైదరాబాద్ ఒక మూలాధారమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలోని 72శాతం విద్యుదుత్పత్తి బొగ్గు ద్వారానే జరుగుతోంది. కానీ గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించి, తద్వార మిగిలిన బొగ్గును గ్యాసిఫికేషన్ వైపు మళ్లించాలన్నదే ప్రధాని మోదీ సర్కారు ధ్యేయమని పేర్కొన్నారు. కోల్ గ్యాసిఫికేషన్‌ను ప్రోత్సహించేందుకు దాదాపు రూ.46,000 కోట్ల భారీ పథకాన్ని కేంద్రం ప్రకటించిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర క్యాబినెట్ ఇటీవల బొగ్గు గ్యాసిఫికేషన్ కోసం రూ.37,500 కోట్లతో ప్రత్యేక ప్రోత్సాహక పథకానికి ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం మొత్తం 75 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫై చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్? తెలిపారు. ఈ ప్రాజెక్టు కారణంగా 50 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆయన వివరించారు.

### హైదరాబాద్ శాస్త్రవేత్తలు సుసాధ్యం

మనదేశానికి ఇప్పటికీ మెథనాల్, అమ్మోనియా, హైడ్రోజన్, సింథటిక్ నాచురల్ గ్యాస్, ఫెర్టిలైజర్స్, కెమికల్స్, ట్రాన్స్ పోర్ట్ ఫ్యూయల్స్, స్టీల్ ఇండస్ట్రీ ఫీడ్ స్టాక్ ఉత్పత్తులను భారీస్థాయిలో దిగుమతి చేసుకుంటున్నాం. దీంతో లక్షలకోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యాన్ని ఖర్చుచేయాల్సి వస్తోంది. కోల్ గ్యాసిఫికేషన్ ప్రక్రియ మనదేశంలో విజయవంతమైతే, మనం దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులను దేశీయంగా తయారుచేసుకోవచ్చు.

భారతదేశంలో లభించే బొగ్గులో బూడిదశాతం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి బొగ్గుతో గ్యాసిఫికేషన్ సాధ్యం కాదనే భావన ఉండేది. కానీ హైదరాబాద్‌లోని శాస్త్రవేత్తలు, ముఖ్యంగా బీహెచ్ఈఎల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూషన్స్ ఇండిజినెస్ టెక్నాలజీ డెవలపర్స్ భారతీయ బొగ్గుకు అనువైన గ్యాసిఫికేషన్ సాంకేతికతను అభివృద్ధి చేశారు.

### మార్కెటింగ్?కు ప్రైవేట్ సెక్టార్ కీలకం

కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలంటే వేల కోట్ల రూపాయల పెట్టుబడి అవసరం అవుతుంది. అందుకే కేంద్ర ప్రభుత్వం కోల్ గ్యాసిఫికేషన్ కోసం మొదటి విడతలో రూ.8,500 కోట్లు, ఇటీవలే మరో రూ.37,500 కోట్ల ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. దీని ద్వారా సుమారు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయనేది కేంద్రప్రభుత్వ ఆలోచన. మెథనాల్, అమ్మోనియా, హైడ్రోజన్ ఉత్పత్తి చేయడం ఒక భాగం మాత్రమే. వాటిని మార్కెట్‌కు చేర్చడం, వినియోగ పరిశ్రమలతో అనుసంధానం చేయడంలో ప్రైవేట్ సెక్టార్ పాత్ర కీలకమైంది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం హోల్ ఆఫ్ గవర్నమెంట్ అప్రోచ్?తో పాలసీ పరమైన మద్దతు ఇస్తోంది.

## కాంగ్రెస్ మేనిఫెస్టో శతాబ్దపు అతి పెద్ద మోసం

**-మాజీ మంత్రి కేటీఆర్ విమర్శ**



**టి మీడియా, జూన్ 13, సిరిసిల్ల :** అడ్డగోలు హామీలిచ్చి రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి గద్దెనెక్కారని బీఆర్?ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. సిరిసిల్లలో కార్యకర్తలు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు ఇబ్బందుల్లో ఉన్నాయని విమర్శించారు. అభయహస్తం పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన మేనిఫెస్టో శతాబ్దపు అతి పెద్ద మోసమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి బూత్ లెవల్‌లో బీఆర్ఎస్ పార్టీకి మెజారిటీ తీసుకురావాలని, ప్రజా సమస్యలపై పోరాడాల్సిన బాధ్యత కార్యకర్తల మీదే ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ మళ్లీ గెలవాలంటే ఆ బాధ్యత పార్టీ కార్యకర్తల మీద ఉందని స్పష్టం చేశారు.

### రెండు ప్రాంతీయ పార్టీలే మిగిలాయి

ఉమ్మడి పాలనలో తెలంగాణ అంటే నాయకులకు గౌరవం ఉండేది కాదన్న కేటీఆర్ అందుకే కేసీఆర్? ఉద్యమం చేసి తెలంగాణా సాధించినట్టు చెప్పారు. కష్టపడి తెలంగాణ తెచ్చింది కేసీఆర్ అని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోని రెండు ప్రాంతీయ పార్టీలైన టీడీపీ, బీఆర్ఎస్ మాత్రమే విజయవంతంగా నిలబడ్డాయని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.
ఎన్నో పథకాలను ప్రభుత్వం రద్దు చేసింది సిరిసిల్లలో ఉన్నవి చిన్న కుటీర పరిశ్రమలన్న కేటీఆర్ రేవంత్ రెడ్డి తన మీద కోపం సిరిసిల్ల నేతన్నల మీద చూపించవద్దని తెలిపారు. ఇవాళ సిరిసిల్ల నేతన్నలకు బతుకమ్మ చీరల ఆర్డర్లు రద్దు చేశారని, రైతుబంధు సహా ఎన్నో పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. కేసీఆర్ మరోసారి సీఎం కావాల్సిన అవసరం ఉందని కార్యకర్తలకు తెలిపారు. రైతుల ధాన్యం కొనేందుకు రాష్ట్రంలో కనీసం గన్నీ బ్యాగులు లేవని, ఉన్న గన్నీ బ్యాగులన్నీ రాహుల్ గాంధీకి డబ్బులు పంపేందుకు ఢిల్లీకి వెళ్లాయని అంటున్నారని ఎద్దేవా చేశారు.

### కేసీఆర్‌ను మాత్రమే చూడాలి

వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలు 900 రోజులైనా నెరవేర్చలేదని విమర్శించారు. హామీల గురించి ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో 119 స్థానాల్లో అభ్యర్థి కేసీఆర్ మాత్రమేనని పేర్కొన్నారు. నియోజకవర్గాల్లో అభ్యర్థి ఎవరైనా కేసీఆర్‌ను మాత్రమే చూడాలని సూచించారు. పదేళ్లు కేసీఆర్ ఏం చేశారో ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏం చేశారో ప్రజలకు చెప్పాలని కార్యకర్తలకు వివరించారు.

## అభివృద్దే ధ్యేయంగా ముందుకు

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**టి మీడియా, జూన్ 13, దండేపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పాటు పడుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేసేందుకు జిల్లాకు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం ప్రజలనుద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం పట్టించుకోని తెలంగాణ అన్నవరంగా పేరొందిన గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేంసాగర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నుంచే వచ్చేదికాంగ్రెస్ ప్రభుత్వమేనని, నియోజక వర్గాన్ని విద్య, వైద్య రంగాలతో పాటు ఆలయాలు, రోడ్లు, మున్సిపాలిటీలు, గ్రామాల అభివృద్ధి కోసం ఒక విజన్ ఏర్పాటు చేసుకొని ఒక్కటొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నారన్నారు. మంచిర్యాల నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచేందుకు సంబంధిత శాఖ మంత్రుల వద్దకు నేరుగా వెళ్లి నిధులు తెప్పించుకోవడంలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. అనంతరం రూ. 70 కోట్లతో సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి పనులను, రూ. 74 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎంఎల్సీ దండె విఠల్, మంచిర్యాల ఎంఎల్ఏ కొక్కిరాల ప్రేంసాగర్ రావు, రామగుండం ఎంఎల్ఏ మక్కాన్ సింగ్ లతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా, డిసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, మాజీ డి సీ సీ అధ్యక్షురాలు సురేఖ, మేయర్ దర్శి మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా దాడిలోనే భారతీయులు మృతి-

### ట్రంప్ ఆరోపణలను ఖండించిన ఇరాన్

**టి మీడియా, జూన్ 13, ఢిల్లీ బ్యూరో :**

హర్మూజ్ జలసంధిలో భారతీయ వాణిజ్య నౌకపై దాడి విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇండియాలోని ఇరాన్ రాయబార కార్యాలయం తీవ్రంగా ఖండించింది. ట్రంప్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవి మాత్రమే కాదని, అమెరికా దళాలు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఆడుతున్న నాటకంగా అభివర్ణించింది.

3లో..

## హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం

### శంషాబాద్ ప్రధాన రహదారిపై వరద నీరు

**టి మీడియా, జూన్ 13, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్? నగరంలో అనేక ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. శంషాబాద్ ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీరు చేరడంతో ట్రాఫిక్?కు అంతరాయం కలిగింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. నగరంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సీఎం రేవంత్? రెడ్డి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు.

3లో..

## 'ఫీజు రీయింబర్స్‌మెంట్' కొత్త జీవోలు

3లో..

### ఆలస్యమైతే పరిస్థితి :ప్రైవేటు కళాశాలలు

## ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్

**- జూన్ 30న బాధ్యతలు స్వీకరణ**



**టి మీడియా, జూన్ 13, ఢిల్లీ బ్యూరో:** భారత తదుపరి ఆర్మీ చీఫ్?గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ నియామకమయ్యారు. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆర్మీ చీఫ్‌గా ఉన్న జనరల్ ఉపేంద్ర ద్వివేది పదవీ విరమణ కానున్న నేపథ్యంలో ధీరజ్ సేథ్ ఆ బాధ్యతలను చేపట్టనున్నారు. ఈనెల 30న లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ ఆర్మీ చీఫ్?గా బాధ్యతలు బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ది ఆర్మీ స్టాఫ్?గా ఉన్న ఆయనకు సైనిక వ్యూహాల్లో అపారమైన అనుభవం ఉంది. ధీరజ్ సేథ్ నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. ఆయన డిసెంబర్ 1986లో భారత సైన్యంలోని ఆర్మర్డ్ సాయుధ దళంలో చేరారు. దాదాపు 40 ఏళ్ల సుదీర్ఘ కాలంలో ఆయన సైన్యంలోని వివిధ విభాగాల్లో, పలు ప్రాంతాల్లో పనిచేశారు.


ధీరజ్ సేథ్ తన కెరీర్?లో కొన్ని కీలకమైన బాధ్యతలను నిర్వహించారు. ఎడారి సరిహద్దుల్లోని ఒక కీలకమైన ఆర్మర్డ్ రెజిమెంట్‌కు నాయకత్వం వహించారు. పశ్చిమ ఆర్మర్డ్ బ్రిగేడ్ కమాండర్‌గా బాధ్యతలను నిర్వహించారు. జమ్మూకశ్మీర్ ప్రాంతంలో ఉగ్రవాద నిరోధక దళం కమాండర్‌గా పనిచేశారు. ఉగ్రవాదులను నిర్మూలించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో కీలకంగా వ్యవహరించారు. లెఫ్టినెంట్ జనరల్ హోదా పదోన్నతి పొందిన తరువాత భారత సైన్యానికి చెందిన అత్యంత శక్తివంతమైన ప్రధాన స్ట్రైక్ ఫార్మేషన్లలో ఒకటైన 'సుదర్శన్ చక్ర కోర్'కు కమాండర్‌గా వ్యవహరించడం ధీరజ్ సేథ్ కెరీర్?లో కీలకమైన ఘట్టంగా చెప్పుకోవాలి. యుద్ధ వేళల్లో శత్రువులపై మెరుపుదాడి చేసే వ్యూహాలను రూపొందించడంలో 'సుదర్శన్ చక్ర కోర్ అత్యంత కీలకమైనది. ధీరజ్ సేథ్ కెరీర్‌లో అరుదైన గుర్తింపులను సొంతం చేసుకున్నారు. ఆర్మీ కమాండర్‌గా పదోన్నతి పొందిన తర్వాత భారత సైన్యంలోని రెండు అత్యంత కీలకమైన సౌత్ వెస్ట్రన్ కమాండ్, సదరన్ కమాండ్?గా పని చేశారు. భారత ఆర్మీలో ఇలాంటి అవకాశం చాలా తక్కువ మంది అధికారులకు లభించింది.

### ఆపరేషన్ సింధూర్?లోనూ

పలు ఆపరేషన్?లకు సంబంధించిన ప్రణాళికలు, దళాల నిర్వహణ, సైనిక సామర్థ్యాల అభివృద్ధిలో ధీరజ్? విశేషమైన కృషిచేశారు. గతేడాది పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యం అత్యంత వ్యూహాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ సమయంలో పుణె కేంద్రంగా ఉన్న సదరన్ కమాండ్‌కు ధీరజ్ నాయకత్వం వహించారు. అనంతరం పశ్చిమ సరిహద్దు వెంబడి నిర్వహించిన త్రివిధ దళాల సంయుక్త విన్యాసాలను సమన్వయం చేశారు. ముఖ్యంగా రాజస్థాన్ ఎడారి ప్రాంతంలో జరిగిన అతిపెద్ద త్రివిధ దళాల సంయుక్త విన్యాసం "ఎక్సర్‌సైజ్ త్రిశూల్"కు ఆయన పర్యవేక్షించారు. అంగోలాలోని ఐక్యరాజ్యసమితి శాంతి భద్రతా మిషన్‌లోనూ ఆయన సేవలందించారు. అలాగే, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, భవిష్యత్ యుద్ధరంగంతో సమన్వయం చేయడంలో ఆయన చేసిన సేవలు కీలకమైనవి.

### ఇక ఉపేంద్ర ద్వివేది విషయానికొస్తే,

భారత సైన్యాధిపతిగా విశేషమైన సేవలు అందించిన జనరల్ ఉపేంద్ర ద్వివేది, 2024 జూన్‌లో 30వ భారత ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది జూన్ 30న పదవీ విరమణ చేయనున్నారు. దాదాపు 4 దశాబ్దాల పాటు సాగిన ఆయన మిలిటరీ కెరీర్‌లో ఎన్నో కీలక బాధ్యతలు చేపట్టారు. ఎన్నో కీలక ఆపరేషన్?లలో పాల్గొన్నారు. శత్రుమూకల ఆట కట్టించేందుకు, భవిష్యత్తులో వచ్చే ముప్పులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఆయన విశేషమైన కృషి చేశారు. చైనా, పాకిస్థాన్? సరిహద్దుల్లో రక్షణ వ్యూహాలను పర్యవేక్షించారు. కొన్ని సందర్భాల్లో పాకిస్థాన్?కు గట్టి హెచ్చరికలు చేశారు. సరిహద్దుల్లో ఉగ్రవాదానికి మద్దతు ఇస్తే తీవ్ర పరిణామాలుంటాయని, పాకిస్థాన్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపివేయాలని ఇటీవల ఆయన వార్నింగ్ ఇచ్చారు. ఇక, అమెరికాలోని ప్రతిష్టాత్మకమైన 'యూఎస్ ఆర్మీ వార్ కాలేజ్– ఇంటర్నేషనల్ హాల్ ఆఫ్ ఫేమ్'లో ఆయనకు చోటు దక్కింది. అంతేకాదు, ఈ అరుదైన గౌరవాన్ని దక్కించుకున్న మూడో భారత సైనికాధికారిగా ఆయన నిలిచారు.



# దేశానికే ఆదర్శంగా నల్లగొండ నిలిపేందుకు కృషి'

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**టి మీడియా, జూన్ 13, నీలగిరి:**



రైతుల ఐక్యత, పరస్పర సహకారం, ప్రభుత్వ మద్దతుతో నల్లగొండ జిల్లాను బత్తాయి సాగులో దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎలిమినేటి మాధవరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సిట్రస్ సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికై అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. నల్లగొండ పేరు వినగానే బత్తాయి గుర్తుకొస్తుందని, జిల్లాలో గతంలో 4 లక్షల ఎకరాల్లో బత్తాయి సాగు కాగా, కాలక్రమేనా వివిధ కారణాల వల్ల అది 40 వేల ఎకరాలకు తగ్గడం బాధాకరమన్నారు. అయితే మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా రైతులు కూడా మారాల్సిన అవసరం ఉందని, ఎప్పుడు వరిపైనే ఆధార పడకుండా బత్తాయి లాంటి పంటలు, ఇతర ఉద్యాన పంటలను సాగు చేయాలన్నారు. పంట మార్పిడిపై తప్పనిసరి దృష్టి సారించాలని, ఈ విషయంలో రైతులకు ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వివిధ పంటలు సాగుచేసే రైతులకు సహకారం అందిస్తున్నదని, ముఖ్యంగా వరి పండించిన రైతులకు మద్దతు ధర కల్పించడమే కాకుండా, రూ.500 బోనస్ ఇచ్చి సన్నధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. అయితే బత్తాయికి పేరు ప్రఖ్యాతులు గాంచిన నల్లగొండ జిల్లాలో తిరిగి బత్తాయిని ఎక్కువ మొత్తంలో సాగు చేయాల్సిన అవసరం ఉందని, బత్తాయి ఆరోగ్యపరంగా కూడా మనిషికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉద్యాన పంటల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి అంతర్జాతీయ స్థాయి ఫ్రూట్ మార్కెట్ కు శంకుస్థాపన చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రైతులు పంట మార్పిడితో పాటు, ఉద్యాన పంటలను సాగు చేయాలని, నల్లగొండ జిల్లాలో బత్తాయి సాగుకు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అవసరమైతే హైదరాబాద్ లో మరోసారి సమావేశం ఏర్పాటు చేసి సిట్రస్ ను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో సిట్రస్ రైతుల సమస్యలు, భవిష్యత్తు అవకాశాలు, ఆధునిక సాగు పద్ధతులు, మార్కెటింగ్ ఎగుమతులు తదితర విషయాలపై ఆలోచిస్తామన్నారు.

కార్యక్రమానికి హాజరైన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. బత్తాయిలో అనేక కొత్త రకం వంగడాలు వచ్చాయని, రైతులకు ఇవి ప్రయోజనకరంగా ఉంటాయని, ముందు నుండి నల్లగొండ బత్తాయికి ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రైతు బీమా, మహిళలకు రుణాలు తదితర సౌకర్యాలను కల్పిస్తున్నదన్నారు. అనంతరం రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, నల్గొండ మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ చైర్మన్ అమిత్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డి.రాజి రెడ్డి, రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి, చెవిటి వెంకన్న, పావని రెడ్డి, ఉద్యాన శాఖ రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లాల అధికారులు, అభ్యుదయ రైతులు, బత్తాయి రైతులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రతపై దృష్టి పెట్టని అధికారులు

- ఫోన్ చేస్తే స్పందించని కౌన్సిలర్

**టీ మీడియా, జూన్ 13, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని 21 వార్డులో పరిసరాలు అపరిశుభ్రంగా మారి దర్శనమిచ్చిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలున్నాయి. డ్రైనేజీలు, మురికి నీరు, నిల్వ చెత్త చెదారం వంటివి పరిసరాలు పరిశుభ్ర చేయడంలో అధికారులు పూర్తిగా విఫలంమయ్యారు. కర్రెమ్మ గుడి దగ్గర సరైన మురికి కాలువలు లేకపోవడంతో మురుగునీరు, నల్ల నీరు రోడ్డు పై పారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మారెమ్మ కుంట సమీపంలో, నిత్యం దుర్వాసనతో సమీప కాలనీ ప్రజలు వ్యాపారస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం సమీపిస్తునందున్న పరిసరాలు అపరిశుభ్రంగా మారి దుర్వాసనతో ఈగలు, దోమలు వలే ఆవకాశం ఉంది. మున్సిపాలిటీ కమిషనర్ పర్యవేక్షణ లేకపోవడంతో, పని చేసే కార్మికులు ఆడింది ఆట పాడింది పాట లాగా నిర్వర్తిస్తున్నారు. నిత్యం వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉండి గెలిచి వార్డు ను అభివృద్ధి చేస్తా అని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కౌన్సిలర్ గెలిచిన తర్వాత వార్డును పట్టించుకోవడం లేదు వార్డులో తిరగడం లేదని స్థానిక ప్రజలు తెలుపు తున్నారు. ఏదైనా సమస్య వస్తే ఫోన్ చేస్తే కూడా స్పందించడం లేదని వార్డు ప్రజలు తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. ఆయన ఎక్కడ చేసిన గొంగళి ఎక్కడ అన్నట్లుగా పరిస్థితులు మారక పోవడంతో సమస్య మళ్ళీ యధాస్థితికి చేరింది. రోడ్లపై వృధా నీళ్లు పారకుండా మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉంది. వ్యాపారస్తులు చికెన్ సెంటర్ వ్యర్థాలు, కటింగ్ వెంట్రుకల వ్యర్థాలు అని అక్కడే వేయడంతో పందుల బెరద ఎక్కువ అయింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వ్యాపారస్తులకు అవగహన కల్పించి పరిశుభ్రత పై దృష్టి కేంద్రీకరించాలని స్థానికులు కోరుతున్నారు.

# వైభవోపేతంగా శ్రీ వేణుగోపాలస్వామివారి రథోత్సవం

- రుక్మిణి--సత్యభామ సమేతుడై

**టి మీడియా, జూన్ 13, తిరుపతి:**



కార్వేటినగరం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం నిర్వహించిన రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గోవింద నామస్మరణలు, మంగళ వాద్యాలు, భజన బృందాల కీర్తనల మధ్య స్వామివారు దివ్య రథాన్ని అధిష్ఠించి గ్రామ వీధుల్లో విహరించి భక్తులకు మంగళ దర్శనం ప్రసాదించారు. ఉదయం 7.30 గంటలకు ప్రారంభమైన రథోత్సవంలో భక్తులు భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగగా, అడుగడుగునా కర్పూర హారతులతో స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, కోలాటాలు, భజనలతో గ్రామమంతా ఆధ్యాత్మికోత్సాహంతో కళకళలాడింది. రథం యథాస్థానానికి చేరుకున్న అనంతరం వేదపారాయణం, ప్రబంధ పఠనం, శాత్తుమొర, హారతి కార్యక్రమాలు నిర్వహించారు.

**రథోత్సవం చాటిచెప్పే ఆత్మతత్త్వ సందేశం**

వేదాంత దృష్టిలో ఆత్మనే రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలు గుర్రాలు, విషయాలు వీధులుగా భావిస్తారు. ఈ రథోత్సవం ద్వారా శరీరానికి అతీతమైన ఆత్మస్వరూపాన్ని గ్రహించి ఆత్మానాత్మ వివేకాన్ని పెంపొందించుకోవాలనే గొప్ప తాత్త్విక సందేశాన్ని స్వామివారు భక్తులకు అందిస్తున్నారు.

**జూన్ 14న చక్రస్నానం**

బ్రహ్మోత్సవాల చివరి రోజైన జూన్ 14 ఆదివారం ఉదయం 7.30 నుంచి 9.45 గంటల వరకు చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు ధ్వజావరోహణం జరగడంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# మాయమైన 132 అడుగుల మొబైల్ టవర్

- పోలీసులకు కంప్లైంట్ ఇచ్చిన కంపెనీ

**టి మీడియా, జూన్ 13, బక్సర్ :**



బిహార్?లోని బక్సర్ జిల్లా డుమ్రావ్ గ్రామంలో ఒక షాకింగ్ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామంలో మధ్యలో ఉన్న 132 అడుగుల ఎత్తైన భారీ మొబైల్ టవర్?, దానితోపాటు ఒక పెద్ద జనరేటర్? ఉన్నపళంగా కనిపించకుండా పోయాయి. సినిమాల్లో లాగా గుట్టుచప్పుడు కాకుండా జరిగిన ఈ ఘరానా చోరీపై స్థానికులు, పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

**ఇంతకీ ఏం జరిగింది?**

డుమ్రావ్ గ్రామంలోని వార్డు నంబర్?-18లో చాలా కాలం క్రితం జీటీఎల్ అనే కంపెనీ మొబైల్ టవర్?ను ఏర్పాటు చేసింది. గత కొంత కాలంగా అది మూతపడి ఉంది. ఇటీవల దాన్ని రిపేర్ చేయడానికి జీటీఎల్? కంపెనీ సిబ్బంది అక్కడికి వెళ్లి చూసే సరికి వారి మైండ్ బ్లాక్? అయ్యింది. అంత పెద్ద టవర్ ఉన్న చోట కేవలం ఖాళీ స్థలమే ఉంది. అక్కడ ఒకప్పుడు ఏర్పాటు చేసిన 132 అడుగుల భారీ మొబైల్ టవర్?గానీ?, 15కేవీ జనరేటర్, ఇతర టెక్నికల్ ఎక్విప్?మెంట్? గానీ కనిపించలేదు. దీనితో వారి మైండ్? బ్లాక్ అయ్యింది. దీనితో కంపెనీ ప్రతినిధి డుమ్రావ్? పోలీస్ స్టేషన్?కు వెళ్లి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విధంగా ఆ ఘరానో చోరీ వెలుగులోకి వచ్చింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఇంత పెద్ద టవర్?ను దొంగలు చోరీ చేసినా, స్థానికులు ఎవరికీ ఈ విషయం తెలియకపోవడం!

**ఆ స్థలం యజమాని ఏమంటున్నారు?**

వాస్తవానికి ఆ టవర్ హరేనాథ్ యాదవ్ అనే స్థానిక వ్యక్తి స్థలంలో ఉండేది. 2010లో కంపెనీతో ఆయన 12 ఏళ్ల కాంట్రాక్ట్? కుదుర్చుకున్నాడు. 2022లో ఆ కాంట్రాక్ట్ ముగిసింది. దీనితో సదరు కంపెనీ హరేనాథ్?కు అద్దె డబ్బులు చెల్లించడం ఆపేసింది.

**అందరూ చూస్తుండగా- పట్టపగలే చోరీ!**

మరి అంత పెద్ద టవర్?ను ఎవరికీ అనుమానం రాకుండా ఎలా దొంగిలించారు అంటే? స్థానికులు చెబుతున్నదాని ప్రకారం, ఈ టవర్ ఒక్క రోజులో మాయం కాలేదు. గత 15, 20 రోజులుగా కొంత మంది కార్మికులు వచ్చి టవర్ నట్లు, బోల్టులు ఊడదీస్తూ, ఇనుప ముక్కలను పెద్ద ట్రక్కుల్లో ఎక్కించుకొని వెళ్లారు. ఇలా టవర్?ను, పక్కనే ఉన్న జనరేటర్?ను వాళ్లు తీసుకెళ్లడం తాము కళ్లారా చూశామని స్థానికులు చెప్పారు. కంపెనీకి, స్థల యజమానికి మధ్య గొడవ నడుస్తోంది కాబట్టి, కంపెనీ వాళ్లే టవర్?ను తీసేస్తున్నారని తాము అనుకున్నామన్నారు. అయితే వచ్చిన వాళ్లు కంపెనీ మనుషులు కాదు, ఘరానా దొంగలు! ఈ దొంగలు ఎంతో తెలివిగా, ఎవరికీ అనుమానం రాకుండా, అందరూ చూస్తుండగానే పట్టపగలు ఈ భారీ టవర్?ను ముక్కలు ముక్కలుగా కోసి ఎత్తుకెళ్లారు.

**మా ఆస్తులకు రక్షణ ఏదీ?**

తమ గ్రామంలో అందరూ చూస్తుండగా, ఇంత పెద్ద చోరీ జరగడంతో స్థానికలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. "దొంగలు అంత పెద్ద టవర్?ను అందరి ముందూ దొంగలించగలిగితే, ఇక మా ఇళ్లకు, మా ఆస్తులకు ఏం రక్షణ ఉంటుంది?" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై బక్సర్ జిల్లా ఎస్?పీ శుభమ్ ఆర్య మాట్లాడుతూ, కంపెనీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. స్థల యజమానిని, చుట్టుపక్కల వారిని విచారణ చేసి దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఆయన అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వైభవంగా అమ్మవారి పల్లకి సేవ

- పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

**టి మీడియా, జూన్ 13, సుల్తానాబాద్:**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి (వాసవి మాత దేవాలయం)లో అధిక జేష్ఠ మాసం పురస్కరించుకొని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారికి ఓడి బియ్యం సారే సమర్పించారు, పలు రకాలకు చెందిన 33 నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు, ఆలయ అర్చకులు వల్లకొండ మఠం మహేష్ , పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు బాదం వాణి అధికమాస ప్రత్యేకతను వివరించారు, అనంతరం వాసవి మాత పల్లకి సేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు, ప్రముఖ రైస్ మిల్ వ్యాపారవేత్త నార్ల వెంకన్న జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు, పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు బాదం వాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి, పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి, అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శి తోడుపునూరి రాజేంద్రప్రసాద్ , క్యాషియర్ కొమురవెల్లి (కేబి) శ్రీనివాస్, శ్రీ శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ , వాసవి క్లబ్ అధ్యక్షులు రామిడి రవీందర్, సామాజిక సేవకులు పల్లకిషన్ పలువురు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు..

# గగనతల రక్షణకు ఎయిర్‌ఫోర్స్ కీలకం

- గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు హాజరైన రాజ్‌నాథ్‌సింగ్

**టి మీడియా, జూన్ 13, హైదరాబాద్ బ్యూరో :**



దేశ రక్షణ కోసం ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్?నాథ్?సింగ్? పిలుపునిచ్చారు. హైదరాబాద్?లోని దుండిగల్? ఎయిర్?ఫోర్స్? అకాడమీలో జరిగిన గ్రాడ్యుయేషన్ పరేడ్?కు రివ్యూయింగ్? ఆఫీసర్?గా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్?నాథ్?సింగ్ మాట్లాడారు. గగనతల రక్షణ వ్యవస్థకు ఎయిర్? ఫోర్స్? చాలా కీలకమని పేర్కొన్నారు. యుద్ధంలో సాంకేతిక వినియోగం చాలా పెరిగిందని, సాంకేతిక వినియోగాన్ని అధికారులు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆపరేషన్ సింధూర్‌లో ఎయిర్ వారియర్స్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ ప్రస్తుత టెక్నాలజీ ప్రపంచంలో అనునిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు.

**అవార్డులను ప్రదానం చేసిన మంత్రి**


అంతకుముందు ఎయిర్ ?ఫోర్స్?, నేవీ, కోస్ట్ ?గార్డ్? ట్రైనీలకు వింగ్స్?, బ్రెవెట్స్?ను రాజ్?నాథ్?సింగ్ అందజేశారు. పరేడ్?లో సుఖోయ్?, సూర్యకిరణ్?, సారంగ్? విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తొలి ఎన్‌డీఏ మహిళా క్యాడెట్ల కమిషనింగ్‌కు ఎయిర్‌ఫోర్స్ అకాడమీ వేదిక అయ్యింది. మెరిట్?లో అగ్రస్థానంలో నిలిచిన క్యాడెట్లకు ప్రెసిడెంట్స్? ప్లాక్? అవార్డులను రక్షణమంత్రి ప్రదానం చేశారు. ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఎయిర్‌చీఫ్ మార్షల్ ఏ.పి.సింగ్ నేతృత్వంలో ఫ్లైపాస్ట్, ఎయిర్‌ఫోర్స్, నేవీ, కోస్ట్ గార్డ్ ట్రైనీలకు వింగ్స్, బ్రెవెట్స్ అందజేశారు. వియత్నాం ట్రైనీలకూ శిక్షణ పూర్తి ధ్రువపత్రాల ప్రదానం చేశారు. పరేడ్ ప్రారంభంలో ఆకాష్‌గంగా, ఎయిర్ వారియర్ డ్రిల్ టీమ్ విన్యాసాలు ప్రదర్శించారు.

**దేశ భద్రతలో సీఐఎస్ఎఫ్ పాత్ర అత్యంత కీలకం**

హైదరాబాద్‌లోని సీఐఎస్ఎఫ్ నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీలో నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరై పరేడ్?లో గౌరవ వందనం స్వీకరించారు. 39వ బ్యాచ్‌కు చెందిన 76 మంది అసిస్టెంట్ కమాండెంట్లు, 9వ బ్యాచ్‌కు చెందిన 124 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, 5 మంది మహిళా అధికారుల పాసింగ్ అవుట్ పరేడ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, దేశ భద్రతలో సీఐఎస్ఎఫ్ పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, నిబద్ధత, సేవా భావంతో విధులు నిర్వహిస్తూ దేశ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని శిక్షణార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు, కుటుంబ సభ్యులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీటీడీకి ట్రక్కు విరాళం

**టి మీడియా, జూన్ 13, తిరుమల:**



ప్రముఖ వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ లిమిటెడ్ శనివారం టీటీడీకి రూ.31,72,532 విలువైన ట్రక్కును విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రెసిడెంట్ శ్రీ సంజీవ్ కుమార్ శ్రీవారి ఆలయం ముందు వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి ట్రక్కు తాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ట్రాన్స్ పోర్ట్ ఇన్ చార్జ్ జీఎం శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, తిరుమల డీఐ శ్రీ కృష్ణయ్య పాల్గొన్నారు.

# కేయూ భూములకు రక్షణ గోడ

- రూ.20 కోట్లతో ప్రహరీ నిర్మాణ పనులు

**టి మీడియా, జూన్ 13, హైదరాబాద్ బ్యూరో :**




కబ్జాలకు నిలయంగా, అక్రమార్కులకు వరంగా మారిన కాకతీయ విశ్వవిద్యాలయం భూముల రక్షణకు ఎట్టకేలకు తెరలేచింది. రెండు దశాబ్దాలకు పైగా హామీలకే పరిమితమైన ప్రహరీ గోడ నిర్మాణం ఇప్పుడు కార్యరూపం దాల్చుతోంది. రూ.వందల కోట్ల విలువైన కేయూ భూములను కాపాడేందుకు రూ.20 కోట్లతో 10 కిలోమీటర్ల మేర ప్రహరీ గోడ నిర్మాణానికి అధికారులు శ్రీకారం చుట్టారు. దీంతో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆక్రమణలకు అడ్డుకట్ట పడటంతో పాటు విశ్వవిద్యాలయ ఆస్తుల పరిరక్షణకు బలమైన భరోసా లభించనుంది.

దాదాపు 50 ఎకరాలను కబ్జా చేసిన అక్రమార్కులు వరంగల్ నడిబొడ్డున అత్యంత విలువైన భూముల్లో ఆక్రమణలు పెరిగిపోయాయి. ఇప్పటి వరకు దాదాపు 50 ఎకరాల కేయూ భూములు కబ్జాకు గురయ్యాయి. వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్యకు కేంద్రంగా ఉన్న కేయూలో కబ్జాదారుల అరాచకాలు పెరిగి ఆస్తులను కాపాడటం పాలక మండలికి తలకు మించిన భారంగా మారింది. ఒకవైపు కబ్జాలు, ఇంకోవైపు కొన్ని సంస్థలకు భూమి కేటాయించడంతో ఏటికేడు భూములు కుంచించుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో కేయూకు ప్రహరీ గోడ నిర్మించి భూములను కాపాడాలన్న డిమాండ్ పెరిగింది.

25 ఏళ్లుగా కలగా మారిన ప్రహరీ గోడ నిర్మాణం గతంలో ఉపకులపతులుగా విధులు నిర్వహించిన వారందరూ ప్రహరీ నిర్మాణం తమ ప్రాధాన్యమని చెప్పినా, అవి ఆచరణకు నోచుకోలేదు. 2024లో కేయూ ఇన్?ఛార్జి వీసీగా విధులు నిర్వర్తించిన ఐఏఎస్? అధికారి వాకాటి కరుణ గోడ నిర్మాణంపై మొగ్గు చూపారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు కూడా చేశారు. ఆ తర్వాత ఏమైందో కానీ ఇలా 25 ఏళ్లు గడిచినా ప్రహరీ గోడ నిర్మాణం మాత్రం కలగానే మిగిలింది. కాకతీయ యూనివర్సిటీ విలువైన భూములను రక్షించుకోవడం కోసం ప్రహరీ గోడ నిర్మించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భూములను కాపాడుకోవడానికి ప్రభుత్వం కాకతీయ వర్సిటీ మొత్తానికి ప్రహరీ గోడ నిర్మాణం చేస్తే బాగుంటుంది. ఇప్పటికే దాదాపు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతలు. అదేవిధంగా వైస్? ఛాన్స్?లర్ ప్రధానంగా దృష్టిపెట్టి నిర్ణయం తీసుకోవడం, స్థానిక ఎమ్మెల్యే రాజేందర్? రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరు చేయించినందుకు ధన్యవాదాలు – శేషుకుమార్, కేయూ ప్రొఫెసర్

ప్రస్తుత వీసీ ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డి శ్రీకారం దాదాపు రెండు దశాబ్దాల తర్వాత కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రహరీ గోడ నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ప్రస్తుత వీసీ ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డి ఆ దిశగా చర్యలకు శ్రీకారం చుట్టారు. 2024లో బాధ్యతలు చేపట్టిన వీసీ ప్రతాప్ రెడ్డి, అదే ఏడాది డిసెంబర్?లో జరిగిన పాలక మండలిలో మరోసారి నిర్ణయం తీసుకున్నారు. 10 కి.మీ మేరకు గోడ నిర్మిచాలని, ఇందుకోసం రూ.20 కోట్లు కేటాయించారు. ప్రహరీ గోడ నిర్మాణంతో భూ కబ్జాలకు అడ్డుకట్ట పడుతుందని విద్యార్థులు చెబుతున్నారు. గోడను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికార యంత్రాంగం చొరవ చూపాలని కోరుతున్నారు.

# మాదక ద్రవ్యాల తయారీ ముఠా గుట్టు రట్టు

- సభ్యుడు సహా ఇద్దరు అరెస్టు

**టి మీడియా, జూన్ 13, రంగారెడ్డి :**



రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్?మెట్? మండలం బాటసింగారంపై తెలంగాణ ఈగల్? ఫోర్స్ అధికారులు, హైదరాబాద్? నార్కోటిక్స్? బృందం, మల్కాజిగిరి కమిషనరేట్? పరిధిలోని అబ్దుల్లాపూర్?మెట్? పోలీసులు, ఎల్బీనగర్? జోన్? క్లూస్? టీం మెరుపుదాడి చేసి మాదకద్రవ్యాల తయారీ ముఠా గుట్టు రట్టు చేశారు. దశాబ్దానికి పైగా నేర చరిత్ర కలిగిన అంతర్జాతీయ డ్రగ్స్? తయారీ ముఠా సభ్యుడు సహా ఇద్దరిని అరెస్టు చేశారు. రూ.50 లక్షల విలువైన 750 గ్రాముల మెఫెడ్రోన్?తో పాటు రసాయనాలను, తయారీ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. పూర్తి వివరాలు ఇలా,

**ఫేషియల్ గ్లో పౌడర్ తయారీ పేరిట**

ఈగల్? ఫోర్స్? పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన ఫైనాన్స్? వ్యాపారి కీసరి మత్స్యగిరి అలియాస్? నరేశ్?? మెఫెడ్రోన్?? మాదక ద్రవ్యం తయారు చేసే అంతర్జాతీయ ముఠాలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ముఠాలోని ఇతర సభ్యులు సంతోశ్??సింగ్? అలియాస్? రాజు, విజయ్?, అశ్వినీ పాఠక్? తదితరులతో కలిసి 2015 నుంచి దేశమంతటా మాదక ద్రవ్యాల తయారీ యూనిట్లు ఏర్పాటు చేశాడు. పలుమార్లు పట్టుబడి జైలుకు సైతం వెళ్లివచ్చాడు. ఫేషియల్? గ్లో పౌడర్? తయారీ పేరిట యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరుకు చెందిన రావుల మహేశ్? అనే వ్యక్తిని సంప్రదించాడు. మామిడి తోటలో వాచ్?మెన్?గా పనిచేస్తున్న అతడికి రూ.10 వేల జీతం ఇస్తానని ఆశచూపాడు. ప్రభాకర్? అనే వ్యక్తి నుంచి ముడి పదార్థాలు, పరికరాలు, రసాయనాలను రూ.60 వేలకు కొన్నాడు. వాటిని మహేశ్? వాచ్?మెన్?గా పని చేస్తున్న మామిడి తోటలోని షెడ్డుకు తరలించాడు.

**అరెస్ట్ చేసిన పోలీసులు**

అక్కడ రెండు కిలోల ముడి మెఫెడ్రోన్?, దాని నుంచి శుద్ధి చేసిన 750 గ్రాముల మెఫెడ్రోన్? తయారు చేశాడు. గురువారం రాత్రి సూర్యాపేటకు తరలించి, విక్రయించేందుకు రంగారెడ్డి జిల్లా బాటసింగారంలోని శ్రీసాయి హెచ్?ఎండీఏ వేబ్రిడ్జి కార్యాలయం సమీపానికి కీసరి మత్స్యగిరి, మోత్కూర్?కు చెందిన నిమ్మల నరేశ్?? చేరుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు శుక్రవారం వారిని అరెస్టు చేశారు. వారి నుంచి 750 గ్రాముల మెఫెడ్రోన్? స్వాధీనం చేసుకున్నారు. అనంతరం తయారీ కేంద్రంలో పరికరాలు, రసాయనాలు, కారు, మూడు మొబైల్స్? స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న విజయ్?, సంతోశ్??, ప్రభాకర్? కోసం గాలిస్తున్నారు.

**రూటు మారుస్తున్న డ్రగ్స్ ముఠాలు**

మత్తు పదార్థాల స్మగ్లింగ్?లో డ్రగ్స్? ముఠాలు రోజురోజుకూ కొత్త మార్గాలు ఎంచుకుంటున్నాయి. ఫేస్?బుక్?, వాట్సా?ప్?లో లావాదేవీలతో పట్టుబడుతుండటంతో రూటుమార్చుతున్నారు. సిగ్నల్?, సెషన్? యాప్?ల ద్వారా లావాదేవీలు కొనసాగిస్తున్నారు. అక్కడ జరిగే చీకటి కార్యకలాపాలు గుర్తించడం పోలీసులకు సవాల్?గా మారింది. గతంలో నైజీరియన్లు, స్థానిక ఏజెంట్లు, డెడ్?డ్రాప్? పద్ధతిలో సరుకు కొనుగోలుదారులకు మత్తుపదార్థాలను అందించేవారు. ఇటీవల కాలంలో పోలీసుల నిఘా పెరగడంతో ఇప్పుడు యాప్?లను వేదికగా మలచుకున్నట్లుగా పేర్కొంది. సింథటిక్? మాదక ద్రవ్యాలు, గంజాయిలో 90 శాతం యాప్?ల్లోనే హైదరాబాద్? నగరానికి చేరుతున్నట్టు గుర్తించారు. నగరంలో ఇప్పటికే బంజాహిల్స్?, మాదాపూర్?, కొంపల్లి ప్రాంతాల్లో ఇటీవల పట్టుబడిన మత్తుబాబుల మొబైల్స్? పరిశీలించినప్పుడు లోగుట్టు వెలుగులోకి వచ్చింది.

# ఆసుపత్రికి గర్భిణిగా వెళ్లిన కానిస్టేబుల్..

- వెలుగులోకి సంచలన నిజాలు..

**టి మీడియా, జూన్ 13, హైదరాబాద్:**



మహానగరంలోని వనస్థలిపురం ప్రాంతంలో అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు ఛేదించారు. గర్భంలోని శిశువు లింగాన్ని గుర్తించి వెల్లడిస్తున్నారనే ఆరోపణలపై నిర్వహించిన డికాయ్ ఆపరేషన్‌లో హయగ్రీవ హాస్పిటల్ డైరెక్టర్‌తో పాటు ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన నగరంలో సంచలనంగా మారింది. వనస్థలిపురం పోలీసులకు హయగ్రీవ హాస్పిటల్‌లో గర్భిణులకు అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో పోలీసులు పక్కా ప్రణాళికతో డికాయ్ ఆపరేషన్ చేపట్టారు. మహిళా కానిస్టేబుల్‌ను గర్భిణిగా పంపించి నిందితుల కార్యకలాపాలపై నిఘా పెట్టారు. దర్యాప్తులో హాస్పిటల్ డైరెక్టర్ కొర్ర రాజు, రిసెప్షనిస్ట్ లోకేష్ గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకునే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం తుక్కుగూడలో ఉన్న వ్యక్తి ద్వారా స్కానింగ్ చేసి పుట్టబోయే శిశువు ఆడా, మగా అనే విషయాన్ని వెల్లడిస్తారని డికాయ్ ఆపరేషన్‌లో తేలింది. ఈ సమాచారం ఆధారంగా పోలీసులు తుక్కుగూడలోని శ్రీ సాయి ధనుష్ క్లినిక్‌పై దాడి నిర్వహించారు. అక్కడ ల్యాబ్ టెక్నీషియన్ విజయ్ కుమార్ అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హయగ్రీవ హాస్పిటల్ డైరెక్టర్ కొర్ర రాజు, రిసెప్షనిస్ట్ లోకేష్, ల్యాబ్ టెక్నీషియన్ విజయ్ కుమార్‌లను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ రాకెట్ వెనుక మరెవరైనా ఉన్నారా? ఇంకా ఎన్ని కేసుల్లో వీరి ప్రమేయం ఉందనే కోణంలో విచారణ కొనసాగుతోంది. గర్భంలోని శిశువు లింగాన్ని నిర్ధారించడం, ఆ సమాచారాన్ని వెల్లడించడం భారతదేశంలో చట్టవిరుద్ధం. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నచట్టం కింద నిందితులపై కేసులు నమోదు చేశారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించే ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు, వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఆడపిల్లలపై వివక్షను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ఎక్కడైనా అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పోలీసులు స్పష్టం చేశారు.

# కేంద్రీయ విద్యాలయాల్లో సంస్కృతం తప్పనిసరి

- రెండు క్లాసుల్లో ఒక్కో సెక్షన్ ఉండాల్సిందే!

**టి మీడియా, జూన్ 13 , ఢిల్లీ బ్యూరో :**

కేంద్ర విద్యాశాఖ పరిధిలోని కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్రీయ విద్యాలయాల్లో 6వ తరగతి, 9వ తరగతుల్లో కనీసం ఒక సంస్కృత సెక్షన్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా మూడో భాషా విధానం అమలుకు సంబంధించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. మే 29న జారీ చేసిన సర్క్యులర్‌లో కేవీఎస్ ఈ మేరకు మార్గదర్శకాలను విడుదల చేసింది. మూడో భాష ఎంపికకు సంబంధించి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఇప్పటికే అభిప్రాయాలు సేకరించే ప్రక్రియను అన్ని కేంద్రీయ విద్యాలయాలు పూర్తి చేసి ఉండాలని సూచించింది.

**మూడో భాషగా సంస్కృతం లేదా ప్రాంతీయ భాష**

కేవీఎస్ మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులు మూడో భాషగా సంస్కృతం లేదా తమ రాష్ట్రానికి సంబంధించిన ప్రాంతీయ భాషను ఎంచుకోవచ్చు. అయితే ఈ భాషలు మొదటి భాష అయిన హిందీ, రెండో భాష అయిన ఇంగ్లీష్‌కు భిన్నంగా ఉండాలి. రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ భాషల జాబితాలో ఉన్న భాషలనే ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. విద్యార్థులు తమ అభిరుచికి అనుగుణంగా సంస్కృతం లేదా ప్రాంతీయ భాషను ఎంచుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. అయితే దేశవ్యాప్తంగా బదిలీలు అయ్యే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల విద్యలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతి కేంద్రీయ విద్యాలయంలో కనీసం ఒక సంస్కృత సెక్షన్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు.

**విద్యార్థుల ఎంపికల ఆధారంగా సెక్షన్లు**

విద్యార్థులు ఎంచుకున్న మూడో భాష ఆధారంగా సెక్షన్లను ఏర్పాటు



చేయాలని కేవీఎస్ సూచించింది. ఒకే భాషను ఎంచుకున్న విద్యార్థులను ఒకే సెక్షన్‌లో ఉంచడం వల్ల తరగతుల నిర్వహణ సులభంగా ఉంటుందని పేర్కొంది. అలాగే విద్యార్థుల మూడో భాష ఎంపికలకు సంబంధించిన వివరాలను 'సమాగమ్' పోర్టల్‌లో నమోదు చేయాలని అన్ని పాఠశాలలకు ఆదేశించింది. ఈ సమాచారాన్ని ఆధారంగా తీసుకుని ఆయా పాఠశాలల్లో అవసరమైన ఉపాధ్యాయుల సంఖ్యను తిరిగి అంచనా వేయనుంది. సంస్కృతం, ప్రాంతీయ భాషలను ఎంచుకున్న విద్యార్థుల వివరాలను వేర్వేరుగా నమోదు చేయాలని స్పష్టం చేసింది.

పాఠశాలల్లో సెక్షన్ల ఏర్పాటు ఎలా? సర్క్యులర్‌లో వివిధ పరిస్థితుల్లో సెక్షన్ల ఏర్పాటుపై ఉదాహరణలు కూడా ఇచ్చింది. ఒకే సెక్షన్ ఉన్న పాఠశాలల్లో సంస్కృతం, ప్రాంతీయ భాషలకు వేర్వేరు బ్యాచ్‌లు ఏర్పాటు చేయవచ్చు. అయితే ప్రతి బ్యాచ్‌లో కనీసం 15 మంది విద్యార్థులు ఉండాలి. రెండు సెక్షన్లు ఉన్న పాఠశాలల్లో ఒక సెక్షన్‌ను సంస్కృతానికి, మరో సెక్షన్‌ను ప్రాంతీయ భాషకు కేటాయించవచ్చు. మూడు లేదా అంతకంటే ఎక్కువ సెక్షన్లు ఉన్న పాఠశాలల్లో విద్యార్థుల ఎంపికల సంఖ్యను బట్టి ప్రధానోపాధ్యాయులు సెక్షన్ల పంపిణీపై నిర్ణయం తీసుకోవచ్చు. అయినప్పటికీ ప్రతి తరగతిలో కనీసం ఒక సంస్కృత సెక్షన్ ఉండాల్సిందేనని కేవీఎస్ స్పష్టం చేసింది. ఇటీవల కేంద్ర మాధ్యమిక విద్యా మండలి కూడా భాషా బోధనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ విద్యా విధానం-2020, జాతీయ పాఠ్య ప్రణాళిక రూపకల్పన కు అనుగుణంగా 9వ తరగతి విద్యార్థులకు మూడు భాషల అధ్యయనాన్ని తప్పనిసరి చేసింది. జూలై 1 నుంచి అమల్లోకి వచ్చే ఈ విధానం ప్రకారం 9వ తరగతి విద్యార్థులు కనీసం రెండు భారతీయ భాషలను తప్పనిసరిగా అభ్యసించాల్సి ఉంటుంది. విదేశీ భాషలను ఎంచుకోవాలనుకునే విద్యార్థులు వాటిని మూడో భాషగా లేదా అదనపు నాలుగో భాషగా మాత్రమే చదివే అవకాశం ఉంటుంది.

**10వ తరగతిలో బోర్డు పరీక్ష ఉండదు**

మూడో భాష విషయంలో విద్యార్థులపై అదనపు ఒత్తిడి పడకుండా చర్యలు తీసుకుంటామని సీబీఎస్ఈ ఇప్పటికే ప్రకటించింది. 10వ తరగతి బోర్డు పరీక్షల్లో మూడో భాష కు ప్రత్యేక పరీక్ష నిర్వహించబోమని తెలిపింది. విద్యార్థులు భాషను నేర్చుకోవడంపైనే దృష్టి పెట్టేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అలాగే మూడో భాషకు సంబంధించిన ప్రత్యేక పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి వచ్చే వరకు 2026-27 విద్యా సంవత్సరంలో 9వ తరగతి విద్యార్థులు 8వ తరగతి మూడో భాష పుస్తకాలను ఉపయోగించాలని సీబీఎస్ఈ సూచించింది.

**దేశవ్యాప్తంగా ప్రభావం**

కేవీఎస్ తాజా నిర్ణయంతో దేశవ్యాప్తంగా ఉన్న వందలాది కేంద్రీయ విద్యాలయాల్లో భాషా బోధనలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. ముఖ్యంగా సంస్కృత భాషకు ప్రాధాన్యం పెరగనుండగా, ప్రాంతీయ భాషలను ఎంపిక చేసుకునే అవకాశాన్ని కూడా విద్యార్థులకు కల్పించడం ద్వారా భాషా వైవిధ్యాన్ని ప్రోత్సహించే ప్రయత్నంగా దీనిని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థుల ఎంపికలు, సెక్షన్ల ఏర్పాటు, ఉపాధ్యాయుల కేటాయింపు వంటి ప్రక్రియలను పూర్తి చేసి కొత్త విధానాన్ని అమలు చేయాలని కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అన్ని పాఠశాలలకు ఆదేశాలు జారీ చేసింది.



## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- కలెక్టర్ కుమార్ దీపక్

**టి మీడియా, జూన్ 13, లక్షెట్టిపేట :**

ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో తాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, మూత్రశాలలు, తదితర పూర్తి సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో విద్యార్థినీ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఎయిర్‌బేస్ వద్ద కూలిపోయిన విమానం

- జోర్హాట్ వైమానిక స్థావరంలో విమాన ప్రమాదం- ప్రమాదానికి గురైన భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 రవాణా విమానం
- పెద్ద ఎత్తున మంటలు

**టీ మీడియా, జూన్ 13, జోర్హాట్ :**



అసోంలోని జోర్హాట్ వైమానిక స్థావరంలో విమాన ప్రమాదం జరిగింది. భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్?-32 రవాణా విమానం కూలిపోయింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఎయిర్?బేస్? లోపల ల్యాండ్? అవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో పైలట్, ఇతర సిబ్బంది ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ఈ ప్రమాదంపై భారత వైమానిక దళం దర్యాప్తునకు ఆదేశించింది. వైమానిక దళ అధికారుల సమాచారం ప్రకారం, జోర్హాట్‌లోని రౌరియా ప్రాంతంలో ఉన్న ఎయిర్‌బేస్‌లో విమానం దిగుతున్న సమయంలో ప్రమాదం సంభవించింది. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని చర్యలు చేపట్టాయి. ప్రస్తుతం పూర్తి స్థాయి రక్షణ చర్యలు, దర్యాప్తు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన తొలి దృశ్యాల్లో విమానం రెండు ముక్కలుగా విరిగిపోయినట్లు కనిపించింది. విమానం ముందు భాగం నుంచి ఇంకా పొగలు వెలువడుతున్నట్లు వీడియోలు, చిత్రాల్లో స్పష్టమైంది. ప్రమాదం అనంతరం మంటలు చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ఘటనాస్థలంలో భారత వైమానిక దళ సిబ్బంది పెద్ద ఎత్తున మోహరించారు. ప్రమాదానికి గల కారణాలపై ప్రాథమిక సమాచారం ఇంకా వెలువడలేదు. విమానంలో ఉన్న సిబ్బంది పరిస్థితి, ప్రాణనష్టం వివరాలు అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది.

**దర్యాప్తునకు ఐఏఎఫ్ ఆదేశం**

ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే సీనియర్ వైమానిక దళ అధికారులు జోర్హాట్‌కు చేరుకున్నారు. ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేసినట్లు చేశారు. సాంకేతిక లోపమా, వాతావరణ పరిస్థితుల ప్రభావమా లేదా ఇతర కారణాల వల్ల ప్రమాదం జరిగిందా అనే కోణాల్లో దర్యాప్తు సాగుతోంది. జోర్హాట్ ప్రాంతంలో శనివారం ఉదయం వాతావరణం మేఘావృతంగా ఉండటంతో వాతావరణ పరిస్థితులు కూడా ప్రమాదానికి కారణమయ్యాయా అనే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ వెలువడలేదు.

**విమానం ప్రత్యేకత**

ఏఎన్-32 అనేది సోవియట్ యూనియన్ కాలంలో అభివృద్ధి చేసిన ద్వి-ఇంజిన్ సైనిక రవాణా విమానం. ఉక్రెయిన్‌కు చెందిన ఆంటోనోవ్ డిజైన్ బ్యూరో దీన్ని రూపొందించింది. భారత వైమానిక దళ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన ఈ విమానం, ఎన్?-26 మోడల్ ఆధారంగా రూపొందించారు. విమాన రెక్కలపై అమర్చిన శక్తివంతమైన ఇంజిన్లు దీని ప్రత్యేకత. అధిక ఉష్ణోగ్రతలు ఉన్న ప్రాంతాలు, ఎత్తైన పర్వత ప్రాంతాల్లో కూడా సమర్థవంతంగా పనిచేసే సామర్థ్యం దీనికి ఉంది. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలు, లద్ధాఖ్ వంటి క్లిష్ట భౌగోళిక పరిస్థితులు ఉన్న ప్రాంతాల్లో సైనిక సామగ్రి, సిబ్బంది రవాణాకు ఈ విమానాలను విస్తృతంగా వినియోగిస్తున్నారు.

**గతంలోనూ ఏఎన్-32 ప్రమాదాలు**

భారత వైమానిక దళంలో ఏఎన్-32 విమానాలకు సంబంధించిన పలు ప్రమాదాలు గతంలో జరిగాయి. 2019 జూన్‌లో జోర్హాట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్‌లోని మేచుకాకు బయలుదేరిన ఈ విమానం అదృశ్యమైంది. అనంతరం కొండ ప్రాంతాల్లో శకలాలు గుర్తించగా, అందులో ప్రయాణిస్తున్న 13 మంది సిబ్బంది మరణించినట్లు నిర్ధారించారు. అలాగే 2016 జూలైలో చెన్నై నుంచి పోర్ట్‌బ్లెయిర్‌కు 29 మంది సిబ్బందితో బయలుదేరిన మరో ఎన్?-32 విమానం బంగాళాఖాతంపై అదృశ్యమైంది. భారత చరిత్రలోనే అతిపెద్ద గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ విమానం జాడ చాలా కాలం దొరకలేదు. అనంతరం 2024లో ఆ విమానానికి చెందిన శకలాలను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు.

# పాఠశాలల సంఖ్య పెంచాలి

- మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

**టి మీడియా, జూన్ 13, రామగిరి :**




విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వం పాఠశాలల సంఖ్యను పెంచాలని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాసా చారి అధ్యక్షతన యూటీఎఫ్ భవన్ లో జరగగా అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూటీఎఫ్ కార్యకర్తలు ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి కృషి చేయాలన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేడు పాలనలో, ప్రతిపక్షంలో ఉన్న మూడు ప్రధాన రాజకీయ పార్టీలు ప్రభుత్వ బడుల మూసివేతపై నోరు మెదపడం లేదని ఆరోపించారు. పారిశ్రామీకరణ, పట్టణీకరణ మూలంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువ దంపతుల వలసలతో నగరాలలో పెరిగిన జనాభాకు అనుగుణంగా నేడు ప్రభుత్వ బడులు లేవని, జనాభా పెరుగుదలకు అనుగుణంగా నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నకిరేకల్, చండూరు లాంటి పట్టణ ప్రాంతాలలో ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ బడులు ఏర్పాటు చేయాలని సీఎంను డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలో 44 వేల మంది విద్యార్థులు చదువుతుండగా అందులో కేవలం ఒక 5,000 మంది మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని, నల్లగొండ పట్టణంలో బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసిన విధంగానే కేశరాజు పల్లి, రామగిరి, జేబీఎస్, అక్కలాయి గూడెం పాఠశాల అభివృద్ధి చేస్తే పట్టణ ప్రాంతంలో ఆర్థికంగా వెనకబడిన ఎంతో మందికి, మధ్య తరగతి వర్గానికి సౌకర్యంగా ఉంటుందని అందుకు స్థానిక మంత్రి చొరవ చూపాలని కోరారు. డిప్యూటేషన్ ల దుమారంపై ఆయన స్పందిస్తూ టీచర్ల సర్దుబాటు విద్యార్థుల సౌకర్యార్థం ఉండాలని, ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాల కోసం కాదని ఇలాంటి అశాస్త్రీయ డిప్యూటేషన్లు పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ అక్రమ డిప్యూటేషన్ రద్దు కోసం ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటుందని, అవసరమైతే తాను అక్రమ డిప్యుటేషన్ల రద్దుకై ప్రజలను సైతం సమీకరించనున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ అప్పులుటీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలని, ప్రభుత్వం వాగ్దానం చేసిన విధంగా షఉస్ లతో కూడిన కిట్లును అందించాలని, నల్లగొండ జిల్లాలో మంజూరైనటువంటి 124 ప్రీ ప్రైమరీ సెక్షన్లకు అవసరమైన ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ ద్వారా నింపాలని, ప్రభుత్వం హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి విధివిధానాలను రూపొందించి తక్షణమే అమలు పరచాలన్నారు. పీఆర్సీ నివేదికను తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు జులైలో నెలలో ప్రమోషన్లు బదిలీల ప్రక్రియ చేపట్టాలని, రెగ్యులర్ ఎంఈఓ, డిప్యూటీ డీఓ, డీఓలను నియమించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఒకేసారి అల్పాహారం పథకం ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యదర్శి జి నాగమణి, ఎడ్ల సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జి.అరుణ, జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, నలపరాజు వెంకన్న, భాను ఆడిట్ కమిటీ సభ్యులు భాను ప్రకాష్, మధుసూదన్, వివిధ కమిటీల కన్వీనర్లు పగిడిపాటి నరసింహ, ప్రభాకర్, బి.సురేందర్ రెడ్డి, ఎరనాగుల సైదులు, శ్యాం కుమార్, శ్రీలత, వరలక్ష్మి, రాగి రాకేశ్, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# 200 రోజులకు పైగా జైలులో మావోయిస్టులు

- నలుగురికి బెయిల్ మంజూరు

**టి మీడియా, జూన్ 13, మచిలీపట్నం :**




విజయవాడలో గత ఏడాది అరెస్టైన నలుగురు మావోయిస్టులకు మచిలీపట్నం జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. పొడియం రెంగు అలియాస్ భీమ (ఏ1), మడకం మదన్ అలియాస్ మదనన్న (ఏ2), సోది మనీలా (ఏ3), సోది మంగి (ఏ4)లకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపీ షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**గత ఏడాది నవంబర్‌లో అరెస్టు**

గత ఏడాది నవంబర్‌లో విజయవాడలోని కానూరు వద్ద ఉన్న కొత్త ఆటోనగర్‌లోని ఓ భవనంలో మావోయిస్టులు బస చేస్తున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో ఆక్టోపస్, గ్రేహౌండ్స్ పోలీసులు విస్తృతస్థాయిలో తనిఖీలు జరిపారు. స్థానిక పోలీసుల సహకారంతో నలువైపుల నుంచి భవనాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ క్రమంలోనే నవంబర్? 18వ తేదీన విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి ఈ నలుగురు మావోయిస్టులను అరెస్టు చేశారు. అనంతరం వారిపై పటమట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి వీరు నెల్లూరులోని కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

**డిఫాల్ట్ బెయిల్ కోరుతూ పిటిషన్**

నిందితులు 200 రోజులకు పైగా జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న నేపథ్యంలో డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేయాలని వారి తరఫు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసు విచారణలో భాగంగా పోలీసులు దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై కోర్టు కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసి తిరిగి పంపించిందని ఆయన వాదించారు. మావోయిస్టుల తరఫున న్యాయవాది శ్రీనివాస్ మాట్లాడుతూ నిందితులు చాలా కాలంగా జైలులో ఉన్నారని, చట్టపరంగా వారికి డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందని వాదించారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ప్రభావంతో మావోయిస్టులు ఆయుధాలు వదిలి లొంగిపోతున్న పరిస్థితులు ఏర్పడ్డాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు ప్రభుత్వం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వరరావు తమ వాదనలు వినిపించారు. ఈ నెల 2వ తేదీన ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి.

**న్యాయస్థానం కీలక నిర్ణయం**

ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపీ, నిందితుల తరఫు వాదనలతో ఏకీభవిస్తూ నలుగురికీ బెయిల్ మంజూరు చేశారు. అయితే కొన్ని షరతులు కూడా విధించారు.

**బెయిల్‌కు కఠిన షరతులు**

ప్రతి నిందితుడు రూ.25 వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని, అందులో ఒకరు స్థానిక వ్యక్తి పూచీకత్తుదారుగా ఉండాలని కోర్టు ఆదేశించింది. అలాగే కోర్టు అనుమతి లేకుండా మావోయిస్టులు పటమట పోలీస్ స్టేషన్ పరిధిని దాటి వెళ్లరాదని స్పష్టం చేసింది. ఈ షరతులు పాటించిన అనంతరం నలుగురు మావోయిస్టులు జైలు నుంచి విడుదల కానున్నారు

# అమెరికా దాడిలోనే భారతీయులు మృతి-

**ట్రంప్ ఆరోపణలను ఖండించిన ఇరాన్**

**టి మీడియా, జూన్ 13, ఢిల్లీ బ్యూరో :**



హర్మూజ్ జలసంధిలో భారతీయ వాణిజ్య నౌకపై దాడి విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇండియాలోని ఇరాన్ రాయబార కార్యాలయం తీవ్రంగా ఖండించింది. ట్రంప్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవి మాత్రమే కాదని, అమెరికా దళాలు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఆడుతున్న నాటకంగా అభివర్ణించింది. భారతీయ నావికులు ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకపై అమెరికా సైన్యమే దాడులు చేసిందని ఎంబసీ పేర్కొంది. ఈ దాడుల నుంచి ప్రపంచ దేశాల దృష్టిని మళ్లించడానికే వాషింగ్టన్ ఇరాన్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఇరాన్ రాయబార కార్యాలయం పేర్కొంది. భారత్‌లోని ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ రాయబార కార్యాలయం శనివారం అధికారికంగా ఒక సుదీర్ఘ ప్రకటనను విడుదల చేసింది. గడిచిన వారం రోజులుగా అమెరికా దళాలు అంతర్జాతీయ సముద్ర చట్టాలను తుంగలో తొక్కి, మూడు భారతీయ నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించాయని ఇరాన్ వెల్లడించింది. ఈ దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించారని, ఇందుకు అమెరికా పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేసింది. అమెరికా చర్యలు అత్యంత క్రూరమైనవిగా ఇరాన్ అభివర్ణించింది.

## ఒప్పందంలో అన్నీ ఉంటాయ్: అబ్బాస్ అరాగ్చీ

అలాగే, అమెరికా- ఇరాన్ దేశాల మధ్య కుదరబోయే ప్రాథమిక అవగాహన ఒప్పందంపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందించారు. ఈ ఒప్పందంలో అణు కార్యక్రమం, ఇరాన్‌పై ఆంక్షల తొలగింపు, హర్మూజ్ జలసంధి హోదాతో సహా పలు కీలక అంశాలు ఉంటాయని చెప్పారు. ఈ ఒప్పందం రెండు దశల్లో ఉంటుందని, మొదటి దశలో అణు అంశాలపై ఎటువంటి చర్చలు జరగలేదని, వాటిని రెండో దశకు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధి భవిష్యత్తు గతంలోలా ఉండబోదన్నారు. దీని నిర్వహణపై ఇరాన్, ఒమన్ దేశాలు త్వరలోనే ఒక ఉమ్మడి ప్రకటనను విడుదల చేస్తాయని ఆయన సూచించారు.

## ఇరాన్ విదేశాంగ శాఖ మండిపాటు

అమెరికా దాడులపై ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి స్పందించారు. ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారతీయ పౌరుల కుటుంబాలకు ఇరాన్ ప్రభుత్వం తరఫున ఆయన తీవ్ర సానుభూతిని, సంతాపాన్ని ప్రకటించారు. అమెరికా చర్యలను ఆయన స్టేట్ పైరసీగా అభివర్ణించారు.

## ట్రంప్ ఏం అన్నారంటే

మూడు రోజుల క్రితం ఒమన్ గల్ఫ్ ప్రాంతంలోని హర్మూజ్ జలాల్లో భారతీయ నావికులు ప్రయాణిస్తున్న మూడు వాణిజ్య నౌకలపై దాడులు జరగడం, అందులో ముగ్గురు మరణించడం అంతర్జాతీయంగా సంచలనం సృష్టించింది. అయితే, ఈ దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, దీని వెనుక ఇరాన్ హస్తం ఉందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇరాన్ కావాలనే అంతర్జాతీయ నౌకాయానాన్ని దెబ్బతీస్తోందని ఆయన పేర్కొన్నారు. అయితే ట్రంప్ చేసిన ఆరోపణలను ఇరాన్ ఖండించింది.

# హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం



**శంషాబాద్ ప్రధాన రహదారిపై వరద నీరు**

**టి మీడియా, జూన్ 13, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్? నగరంలో అనేక ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. శంషాబాద్ ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీరు చేరడంతో ట్రాఫిక్?కు అంతరాయం కలిగింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. నగరంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సీఎం రేవంత్? రెడ్డి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు.

పలు ప్రాంతాల్లో భారీ వర్షం

రాందేవ్ గూడా, మణికొండ, నార్సింగి, లంగర్ హౌస్, హైదర్?గూడా, అత్తాపూర్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మియాపూర్, చందానగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం ప్రాంతాలను ముంచెత్తింది. మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీ షరీఫ్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్పేట్, యూసుఫ్ గూడా, సనత్ నగర్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ బాచుపల్లి, హైదర్ నగర్, ప్రగతినగర్ మూసాపేట్ పరిసరాల ప్రాంతాల్లో వాన జోరుగా పడింది. నగరంలోని ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, కవాడీగూడ, బోలక్‌పూర్, గాంధీనగర్, అంబర్‌పేట, బర్కత్‌పురా, కాచిగూడ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, యూసుఫ్‌గూడలో వర్షం కురిసింది. మియాపూర్, చందానగర్, లింగంపల్లి, మూసాపేట, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్ ప్రాంతాల్లోనూ మోస్తరు నుంచి భారీవాన పడింది.

నీటిలోనే ప్రయాణించాల్సిన దుస్థితి

పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షం కారణంగా స్థానికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. శంషాబాద్ ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీరు చేరి చెరువుగా మారింది. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రోడ్డుపై నీరు ఉండంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాహనాలు నీటిలోనే ప్రయాణించాయి. వర్షపు నీటిని మోటర్ల ద్వారా సిబ్బంది తొలగించారు. షాద్‌నగర్‌లో భారీ వర్షానికి జాతీయ రహదారిపై భారీగా నీరు నిలిచింది. బెంగళూరు - హైదరాబాద్ హైవేపై నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

అధికారులకు సీఎం ఆదేశాలు

భారీ వర్షాల దృష్ట్యా సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ క్యూర్ పరిధిలో హైఅలర్ట్‌గా ఉండాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హైడ్రా, విద్యుత్, వాటర్ బోర్డు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తుగా టీమ్స్ మోహరించాలని సూచించారు.

# 'ఫీజు రీయింబర్స్‌మెంట్' కొత్త జీవోలు

**ఆలస్యమైతే పరిస్థితి :ప్రైవేటు కళాశాలలు**

**టి మీడియా, జూన్ 13, హైదరాబాద్ బ్యూరో :**

ఫీజు రీయింబర్స్?మెంట్? అంశంపై ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఇకపై నేరుగా విద్యార్థుల అకౌంట్?కే ఫీజు రీయింబర్స్?మెంట్ మొత్తాన్ని వేయనున్నట్టు స్పష్టం చేసింది. విద్యార్థి దరఖాస్తు చేసుకున్న తేదీకి అనుగుణంగా ఎప్పటిలోపు నిధులు విడుదల చేస్తారన్న అంశంపైనా నిర్ణీత షెడ్యూల్?ని సైతం విడుదల చేసింది. ఇకపై ఫీజు రీయింబర్స్?మెంట్? విషయంలో ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టమైన విధానాలు అవలంబిస్తున్నట్టు పేర్కొంది. పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించటమే లక్ష్యంగా సర్కారు తీసుకువచ్చిన ఫీజు రీయింబర్స్?మెంట్ పథకంపై గత కొంతకాలంగా అటు విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలల యాజమాన్యాల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రభుత్వం కొత్త జీఓలతో చెక్ పెట్టింది. విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలకు కాస్త ఊరట కలిగిస్తూ జీఓ నెం 8, జీఎం నెం 9 తీసుకొచ్చింది. వీటి ద్వారా ఫీజు రీయింబర్స్?మెంట్?లో కొత్త విధానం అమలు చేయనున్నట్టు ప్రకటించింది. మరి ఇవి ఏ మేరకు మేలు చేస్తాయి? ఫీజు రీయింబర్స్?మెంట్?పై ఇంత పెద్ద చర్చ జరగటానికి ఉన్న కారణాలేమిటి అనే అంశాలను తెలుసుకుందాం.

**యజమాన్యాలకు ఊరటనిచ్చిన ప్రభుత్వ జీవో**

అందరికీ నాణ్యమైన, సమాన విద్యా అవకాశాలు ఉండాలన్న లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్? రెడ్డి సమయంలో ఫీజు రీయింబర్స్?మెంట్? పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టారు. నాటి నుంచి రాష్ట్ర విభజన తర్వాత కూడా తెలంగాణ ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్?మెంట్? పథకాన్ని కొనసాగిస్తోంది. గత ఐదేళ్లుగా ఫీజు రీయింబర్స్?మెంట్? బకాయిలు విడుదల కావటం లేదంటూ పలుమార్లు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఆందోళన బాట పట్టాయి. ఇప్పటికే సుమారు రూ.8600 కోట్ల ఫీజు రీయింబర్స్?మెంట్? బకాయిలు ఉన్నాయని ఇక 2026-27 విద్యా సంవత్సరానికి జీరో ఫీజుతో విద్యార్థులు కళాశాలలకు వస్తే తాము తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందంటూ కోర్టు మెట్లెక్కాయి. దీంతో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న పరిస్థితి. ఈ ఏడాది ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యే నాటికి ఈ అంశంపై స్పష్టత వస్తుందా అనే అంశం సర్వత్రా చర్చనీయమైంది. ఈ సమస్యకు చెక్ పెడుతూ ప్రభుత్వం కొత్త జీవోలను తీసుకొచ్చింది. జీఓ నెంబర్ 8, 9లను విడుదల చేసింది.

**ఫీజు రీయింబర్స్?మెంట్ నేరుగా విద్యార్థి ఖాతా**

ఎంతో కాలంగా ఫీజు రీయింబర్స్?మెంట్?కి సంబంధించిన ఫీజుల విడుదల అంశంపై ప్రభుత్వం కొత్త జీవోల ద్వారా స్పష్టత ఇచ్చింది. ఫీజు రీయింబర్స్?మెంట్ కష్టాలకు చెక్ పెడుతూ ఇకపై ఏడాదికి మూడు సార్లు నిధులను విడుదల చేసేలా షెడ్యూల్?ని విడుదల చేసింది. విద్యార్థి అడ్మిషన్లు తీసుకున్న సమయం ఆధారంగా ఏ విద్యార్థికి ఎప్పుడు ఫీజు అందుతుందో స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు ఇప్పటి వరకు కళాశాలల అకౌంట్లో వేస్తున్న ఫీజు రీయింబర్స్?మెంట్ డబ్బును ఇకపై నేరుగా డీబీటీ విధానంలో విద్యార్థి ఖాతాలోనే వేయనుంది.

